క్లుప్తంగా

కంప్యూటర్ బహూకరణ



మెప్మా సిటీ మిషన్ మేనేజర్ రామలక్ష్మికి కంప్యూటర్‌ను అందజేస్తున్న ఎస్‌బీఐ అధికారులు

అమలాపురం టౌన్: స్థానిక మెప్మా(పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) కార్యాలయంలోని మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎస్‌బీఐ స్థానిక శాఖ కంప్యూటర్‌ను బుధవారం బహూకరించింది. బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎస్.గున్నేశ్వరరావు, అమలాపురం బ్రాంచి మేనేజర్ పి.నవీన్ చక్రవర్తిల చేతుల మీదుగా మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వి.రామలక్ష్మికి కంప్యూటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు అప్పారి దేవకి, పాము శ్యామల, రాజేశ్వరి, కృష్ణవేణి, స్లమ్ లెవల్ ఫెడరేషన్ ఆర్పీలు పాల్గొన్నారు.

సీహెచ్‌సీకి బెంచీల బహూకరణ



తాళ్లరేవు సీహెచ్‌సీకి బెంచీలు బహూకరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

తాళ్లరేవు: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)కు తాళ్లరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బెంచీలను బహూకరించారు. ఆస్పత్రిలోని బ్లడ్ టెస్టింగ్ ల్యాబ్ వద్ద గర్భిణులు, రోగులకు బెంచీలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వైద్యులు, సిబ్బంది ఆస్పత్రి డైరెక్టర్ బి.శ్రీనివాసరెడ్డికి తెలియజేయగా, ఆయన స్పందించి క్లబ్ దృష్టికి తీసుకెళ్లారు. క్లబ్ సభ్యుడు కట్టా ఆదినారాయణ సేవా దృక్పథంతో మూడు బెంచీలను చేయించి బహూకరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చోడే శ్రీనివాస్, రాయపరాజు, ఆదినారాయణ, భగవాన్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మహా ధర్నాను జయప్రదం చేయాలి

తాళ్లరేవు: ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని స్థానిక ప్రజా సంఘాల భవనంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సీఐటీయూ నాయకురాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆర్.నాగలక్ష్మి కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఇద్దరి ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు

అమలాపురం టౌన్: కర్నూలులో ఈ నెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకూ జరిగే రాష్ట్ర స్థాయి అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు స్థానిక హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. 61 కేజీలో విభాగంలో పి.తరుణ్‌తేజ, 67 కేజీల విభాగంలో బి.యశ్వంత్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు యెనుముల కృష్ణ పద్మరాజు, జిమ్ కోచ్ డాక్టర్ కంకిపాటి వెంకటేశ్వరరావు అభినందించారు.

అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి



వారధి కార్యక్రమంలో మాట్లాడుతున్న కాకినాడ రూరల్ సీఐ శ్రీనివాస్

తాళ్లరేవు: పండగలు, సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని కాకినాడ రూరల్ సీఐ పి.శ్రీనివాస్ అన్నారు. పటవల పంచాయతీ రామన్నపాలెంలో కోరంగి ఎస్ఐ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన వారధి కార్యక్రమానికి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సైబర్ క్రైమ్‌లు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి పట్ల అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని కోరారు.

పి.గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్‌గా బాబి

అమలాపురం టౌన్: పి.గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా అమలాపురం పట్టణ పార్టీ అధ్యక్షుడు వంటెద్దు బాబి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నియామక ఉత్తర్వులు అందుకున్నారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన

- మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి
- ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్

అమలాపురం టౌన్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి అన్నారు. స్థానిక వడ్డిగూడెం వార్డు సచివాలయంలో బుధవారం జరిగిన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్ నానిరాజు అధ్యక్షతన జరిగిన సభలో కౌన్సిలర్ దొమ్మేటి రాము, పట్టణ గృహ సారథుల కన్వీనర్ ఈతకోట శ్రావణకుమార్ సంక్షేమ పథకాల గురించి వివరించారు. తొలుత పార్టీ జెండాను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజెప్పే ఫ్లెక్సీని ప్రదర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉండ్రు వెంకటేష్, దంతులూరి మోహనరాజు, నడింపల్లి వర్మ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలి

ముమ్మిడివరం: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని జెడ్పీటీసీ కుడిపూడి శంకరరావు పేర్కొన్నారు. ముమ్మిడివరం మండలం కర్రివానిరేవు సచివాలయ పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ కుడిపూడి శంకరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పెయ్యల చిట్టిబాబు, కోలా బాబ్జి, సర్పంచ్‌లు కాశి భాగ్యలక్ష్మి, పెద్దిరెడ్డి మునీంద్రరావు, చింతా నాగ మునీంద్రరావు, కాశి జగపతి, కాశి వెంకటరమణ, గిరిగి కోదండ పాణి, బూసి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరంలో..

ఐ.పోలవరం మండలం కొమరగిరిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ విజయ చాముండేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలో 10,260 మంది లబ్ధిదారులకు డీబీజీ, నాన్ డీబీటీ ద్వారా రూ.32,70,18,882 అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మిరియాం జ్యోతి, జెడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సతీష్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నమరాజు వెంకటపతిరాజు, ఢిల్లీ నారాయణ, ఏలూరి ఆదినారాయణ, తోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో సంక్షేమ లబ్ధి వివరాల ఫ్లెక్సీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సత్య నాగేంద్రమణి తదితరులు

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

అమలాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందజేశారని జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరిరామ్‌గోపాల్ అన్నారు. ఎ.వేమవరప్పాడు సచివాలయంలో సర్పంచ్ పందిరి విజయ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ గుబ్బల మల్లికార్జునరావు, దంగేటి రుద్రప్రసాద్, జల్లి దుర్గాప్రసాద్, పందిరి శ్రీనులు సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ఉప్పలగుప్తం: పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. మండలంలోని గోపవరంలో సరిపల్లి, గోపవరం సచివాలయాల పరిధిలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తొలుత సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమాల పట్టికను ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంచే బుల్లియ్య, ఎంపీటీసీ సభ్యుడు కొంకి ఏడుకొండలు, యువజన విభాగం అధ్యక్షుడు ఓగూరి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం: మండలంలోని గోడిలంకలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ఎంపీపీ యిళ్ల శేషగిరిరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ బోర్డును ప్రదర్శించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి నాతి శ్రీనివాసరావు ఇంటివద్ద వైఎస్సార్ సీపీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, తిక్కా ప్రసాద్, రుద్రరాజు లక్ష్మీపతిరాజు, రుద్రరాజు దత్తుడురాజు, పల్లి జేమ్స్, బళ్ళ శ్యామ్, బొంతు శ్రీను, రేవు సుందరరావు పాల్గొన్నారు.



ఎ.వేమవరప్పాడులో సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ శ్రీహరిరామ్‌గోపాల్



గోడిలంకలో కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ యిళ్ల శేషగిరిరావు



కర్రివానిరేవులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

రక్త నిల్వలతో ప్రాణాలను కాపాడాలి



బ్లడ్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎంపీ అనురాధ తదితరులు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్

అమలాపురం టౌన్: ఏ ఆస్పత్రిలో ఏ రోగికి లేదా క్షతగాత్రునికి రక్తం అవసరమైనా అందించేందుకు బ్లడ్ బ్యాంక్‌లు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అమలాపురం కాలేజీ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సహస్ర బ్లడ్ బ్యాంక్‌ను ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి మంత్రి విశ్వరూప్ బుధవారం ప్రారంభించి ప్రసంగించారు. అమలాపురం ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంక్‌లు మానవతా దృక్పథంతో పేద రోగులకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్, ఇళ్ల వెంకటేశ్వరరావు, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి బ్లడ్ బ్యాంక్‌లో పలు విభాగాలను ప్రారంభించారు. అమలాపురం అనిల్ ఆర్థోపెడిక్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ బ్లడ్ బ్యాంక్‌ను పూర్తి ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో ఏర్పాటు చేసినట్లుగా నిర్వాహకులు తెలిపారు. రక్త నిల్వలతో సేవలు అందించేందుకు ముందుకొచ్చిన బ్లడ్ బ్యాంక్ చైర్మన్ చొల్లంగి సత్యనారాయణ, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకుడు డాక్టర్ చొల్లంగి కుమార్‌లను మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అభినందించారు. కార్యక్రమంలో అమలాపురం జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామగోపాల్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, కుడుపూడి భరత్, వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గుత్తుల సత్య పాల్గొన్నారు.

మద్దతు ధర అందించేందుకే కొనుగోలు కేంద్రాలు

ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్

ముమ్మిడివరం: రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించేందుకే ప్రభుత్వం పౌరసరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ముమ్మిడివరం పీఏసీఎస్‌లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారి ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ ఏ గ్రేడు 75 కేజీల బస్తా రూ.1,652, సాధారణ రకం 75 కేజీల బస్తా రూ.1,637కు కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ కోలా గంగాభవాని, పెన్మత్స చిట్టిరాజు, హితకారిణి సమాజం చైర్‌పర్సన్ కమిడి ప్రవీణ్‌కుమార్, రాయపురెడ్డి జానకిరామయ్య, దొమ్మేటి అప్పారావు, కోలా బాబ్జి, మట్టపర్తి జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



ముమ్మిడివరం పీఏసీఎస్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు

దగ్ధమైన బోటు పరిశీలన

యానాం: నియోజకవర్గ శివారు సావిత్రినగర్ జెట్టీ వద్ద ఇటీవల దగ్ధమైన బోటును ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఏఓ మునిస్వామిలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ఘటనకు పాల్పడినవారు ఎంతటివారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. ఇప్పటివరకూ నిందితులపై చర్యలు తీసుకోకపోవడమేంటని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితుడు కామాడి భైరవస్వామి కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. సీఎం రంగసామి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా సహాయం అందేలా చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్పీ రఘునాయగం, ఎస్ఐ శేరు నూకరాజు పాల్గొన్నారు.



దగ్ధమైన బోటును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అశోక్, ఆర్ఏఓ మునిస్వామి

విద్యార్థులకు ఆర్‌జేడీ అభినందన

తాళ్లరేవు: జాతీయ స్థాయి సైన్స్ పోటీల్లో సేఫ్టీ మ్యాన్ హోల్ సిస్టమ్ అనే అంశంలో ప్రతిభ కనబరచిన తాళ్లరేవు హైస్కూల్ విద్యార్థులను డీఈఓ, ఆర్‌జేడీ జి.నాగమణి అభినందించారు. బుధవారం తాళ్లరేవు హైస్కూల్‌లో లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అటల్ మారథాన్ సక్సెస్ మీట్ నిర్వహించారు. కార్యక్రమానికి నాగమణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే కాలమంతా సైన్స్ అండ్ టెక్నాలజీ పైనే ఆధారపడి ఉందని, విద్యార్థులు దానిపై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి సైన్స్ పోటీల్లో ప్రతిభ కనబరచిన దంగేటి నవ్యశ్రీ, కె.జ్యోత్స్న, అప్పల్ల హేమ, గైడ్ టీచర్ పుల్లేటి కిషోర్‌లను అభినందించారు. కార్యక్రమంలో డీఎస్ఓ ఎం.శ్రీనివాసవినీల్, స్టాఫ్ సెక్రటరీ వి.అప్పారావు, ఎల్ఎల్ఎఫ్ అసిస్టెంట్ మేనేజర్ బి.అశోక్ పాల్గొన్నారు.



తాళ్లరేవు హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌జేడీ నాగమణి

నేలకొరిగిన మహా వృక్షం

ఉప్పలగుప్తం: మండలంలోని భీమనపల్లి పీహెచ్‌సీ ఎదుట ఆర్అండ్‌బీ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి వీచిన గాలులకు మహావృక్షం నేలకొరిగింది. దీంతో విలసవిల్లి, భీమనపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. స్థానికంగా ఉన్న పీహెచ్‌సీ, బాలుర వసతి గృహం, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవటంతో విద్యార్థులు, రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఉదయం నుంచి ప్రజలు ఇబ్బంది పడుతున్నా ఆర్అండ్‌బీ, విద్యుత్, పంచాయతీ సిబ్బంది తమకు సంబంధం లేదనట్టు వ్యవహరించారు. మధ్యాహ్నం సర్పంచ్ పెయ్యల రాజ్‌కుమార్ చొరవ తీసుకుని చెట్టు తొలగింపు పనులు చేపట్టడంతో తిరిగి రాకపోకలు మొదలయ్యాయి.



భీమనపల్లిలో నేలకొరిగిన మహా వృక్షం

నారుమడులు సిద్ధం చేసుకోవాలి



భీమనపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ కుమార్‌బాబు

ఉప్పలగుప్తం: రైతులు దాళ్వా సాగు కోసం ముందస్తుగా నారుమడులు సిద్ధం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.కుమార్‌బాబు అన్నారు. మండలంలోని భీమనపల్లి సచివాలయ పరిధిలో సర్పంచ్ పెయ్యల రాజ్‌కుమార్ అధ్యక్షతన స్థానిక రైతులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంటీయు 1121, ఎంటీయు 1156 రకాల నారుమడులు సిద్ధం చేసుకుని మార్చి నెలాఖరులోగా పంట చేతికొచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి మండల డైరెక్టర్ రాయపురెడ్డి నాగు, నాగులపల్లి సూర్యనారాయణ, చీకట్ల భైరవస్వామి, వీఏఏ బి.సునీత పాల్గొన్నారు.

కుల గణన సర్వే సున్నితమైన అంశం

ముమ్మిడివరం: కుల గణన సర్వే సున్నితమైన అంశమని డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారి విజయ థామస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల స్థాయి సమగ్ర కుల గణన శిక్షణా కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. తొలుత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు శిక్షణనిచ్చారు. కులగణన సర్వే ఈ నెల 27 నుంచి ప్రారంభమై వారం రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీఓ రాంబాబు, కోలా బాబ్జి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంజీవ రాయశర్మ జయంతి వేడుకలు

అమలాపురం టౌన్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గణిత క్లబ్ ఆధ్వర్యంలో గణితావధాని సంజీవ రాయశర్మ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రాజరాజేశ్వరి మాట్లాడుతూ పుట్టు గుడ్డివానిగా అంతగా చదువుకోని లక్కోజు సంజీవ రాయశర్మ గణితావధానిగా ఎన్నో అద్భుతాలు సృష్టించారన్నారు. కార్యక్రమంలో గణితావధాని డాక్టర్ టీఎస్‌వీఎస్ సూర్యనారాయమూర్తి, గణిత ఉపాధ్యాయుడు కేవీఎస్ఎస్ఎంఎస్ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి దోహదం

యానాం: రైతుల సంక్షేమానికి యానాం బ్లాక్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ సంస్థ సహాయసహకారాలు అందిస్తుందని ఆర్ఏఓ మునిస్వామి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ కమిటీ భవనంలో ఏర్పాటుచేసిన సొసైటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యానాం ప్రాంతానికి చెందిన రైతులు, రిజిస్ట్రేషన్ చేసుకున్న సభ్యులు సొసైటీలో చేరారన్నారు.కార్యక్రమంలో సీడ్స్ సంస్థ ప్రతినిధి బాలాజీ, వ్యవసాయశాఖ డీడీ శివసుబ్రహ్మణ్యం, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మాజేటి సత్యభాస్కర్, వైస్ ప్రెసిడెంట్ కోన వెంకటరావు, మట్టా సురేష్, రజాక్ పాల్గొన్నారు.

యజ్ఞ పత్రికల ఆవిష్కరణ

అమలాపురం టౌన్: వచ్చే నెల 1వ తేదీ నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 108 ప్రాంతాల్లో అష్టోత్తర శ్రీరామ పూజోత్సవాలు, శ్రీరామ యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లోకాస్సమస్తాస్సుఖినోభవంతు ఆధ్యాత్మిక సేవా సంస్థ అధ్యక్షుడు రేలంగి కుమార్ శంకర్‌గౌడ్ తెలిపారు. స్థానిక సంస్థ కార్యాలయం వద్ద అష్టోత్తర శత శ్రీరామ పూజోత్సవాలు, శ్రీరామ యజ్ఞం శుభ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గోరుగంతు సీతారామం, నల్లా వేణుగోపాలరావు, గొవ్వాల అచ్యుతరామయ్య, భమిడిపాటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న కాకినాడ అర్బన్ ఎంఈఓ రవి

తాళ్లరేవు: మండలంలోని నీలపల్లి జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని కాకినాడ అర్బన్ ఎంఈఓ సీహెచ్ రవి బుధవారం పరిశీలించారు. ఆయన పటవల హెచ్ఎం టి.కాశీవిశ్వనాథ్‌తో కలిసి పాఠశాలలోని వసతులు, సౌకర్యాలు, విద్యాకానుకల పంపిణీ, విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసారు. ఈ సందర్భంగా రవి విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థులకు అన్నీ సక్రమంగా అమలమవుతున్నాయని, భోజనం కూడా చాలా బాగుందని అభినందించారు.

రాఘవరావు సేవలు చిరస్మరణీయం



రాఘవరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి విశ్వరూప్ తదితరులు

అమలాపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మాజీ డైరెక్టర్, అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి వంకాయల రాఘవరావు సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అమలాపురానికి చెందిన రాఘవరావు అనారోగ్యంతో ఈ నెల 18న మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని మంత్రి విశ్వరూప్ బుధవారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. రాఘవరావు చిత్రపటానికి మంత్రి విశ్వరూప్ పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

అన్నసమారాధనకు రూ.లక్ష విరాళం

యానాం: గౌతమీగోదావరి తీరంలో కొలువైన శ్రీదత్తమణికంఠ స్వామివారి ఆలయంలో దీక్షలో ఉన్న అయ్యప్ప మాలధారుల అన్నసమారాధనకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాలధారులకు, దత్తమణికంఠ పూజా మందిరం నిర్వహణకు తాను సహాయపడతానన్నారు.

బాలుడికి పాము కాటు

అల్లవరం: మండలంలోని బెండమూర్లంక గ్రామంలోని మంగళవారపుపేటకు చెందిన మూడేళ్ల బాలుడు సాల సుభాష్‌ను పాము కాటేసింది. బాలుడిని 108 వాహనంలో బెండమూర్లంక పీహెచ్‌సీ, అల్లవరం పీహెచ్‌సీలకు తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స అందించారు. అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్యం సురక్షితంగా ఉందని వైద్యులు తెలిపారు.

నేడు ఐఏఎస్ అధికారి ఉమా నండూరి రాక

యానాం: కేంద్ర సాంస్కృతిక శాఖ సహాయ కార్యదర్శి ఉమా నండూరి గురువారం యానాం విచ్చేయనున్నారని ఆర్ఏఓ మునిస్వామి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప్ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో జరిగే వివిధ కార్యక్రమాల్లో ఆమె పాల్గొంటారని చెప్పారు.